# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : ......................  విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ......................  తరగతి : 4వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. సాహస బాలిక పాఠంలోని మూడవ పేరాను చదివి వినిపించి క్రింది ప్రశ్నలను అడగండి.

1. నాగేశ్వరరావు కుటుంబంలో ఎవరెవరు ఉన్నారు?
2. వారి ఇంట్లో కల్గిన ఆపద ఏమిటి?
3. నాగలక్ష్మి తన తోబుట్టువులను ఎలా రక్షించింది?
4. ఇలాంటి ఆపద కల్గకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
5. నాగలక్ష్మి స్థానంలో మీరు ఉంటే ఏం చేసే వారు?

## II. అ. క్రింది గేయ పంక్తులను చదవండి. సరిచేసి వరుస క్రమంలో రాయండి.

బాలచంద్రుడు చూడ ఎవరోయి

వరరక్తపుధార వారబోసిన సీమ

పలనాడు నీదెరా వెలనాడు నీదెరా

తాంధ్ర పాపయ గూడ నీవోడలా

.......................................................

.......................................................

.......................................................

.......................................................

ఆ. ఈ క్రింది పదాలు చదవండి.
సరైన పదాలతో ఖాళీలను పూరించండి.
(భుజాన, జింక, వేటగాడి, ఎలుక)

1. ............................ వలను కొరికింది
2. జింక ............................... వలలో చిక్కింది
3. తాబేలును వేటగాడు ............................... వేసుకున్నాడు.

ఇ. ఈ క్రింది పేరాను చదవండి. మూడు ప్రశ్నలు తయారు చేయండి.

ఆ బాలుని పేరు హరీష్ చందర్ మెహ్రా. 1958 సంవత్సరంలో జాతీయ సాహస ఆవార్డును అందుకున్న మొట్టమొదటి బాలుడు. 1957 అక్టోబర్ 2వ తేదీన అతడు మంటలు అంటుకొని కాలిపోతున్న టెంట్ నుండి ఎంతో సాహసంతో నెహ్రూ గారిని, ఇతర ప్రముఖులను రక్షించాడు. అప్పుడు అతని వయస్సు 14 సంవత్సరాలు. ప్రస్తుతం ఆయన జీవించి ఉన్నాడు.

1. ..........................................................................................
2. ..........................................................................................
3. ..........................................................................................

## III. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ. క్రింది వానిలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి

1. నీకు తెల్సిన కొన్ని నదుల పేర్లు రాసి వాటి వల్ల కలిగే ఉపయోగాలు రాయండి?
2. వృద్ధురాలిని చూసిన పిల్లలు వెంటనే ఏమి చేశారు?
3. గొప్ప పనులు చేయాలంటే ఏఏ లక్షణాలు ఉండాలి?
4. ఏవైనా ఐదు కుటీర పరిశ్రమల పేర్లు రాయండి.
5. మీ పాఠశాలలో స్వాంతంత్ర్య దినోత్సవం నాడు ఏమేమి చేస్తారు?

ఆ. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి

1. మిత్రలాభం కథను సొంత మాటల్లో రాయండి.
2. మీ బడిలో బాలల దినోత్సవాన్ని ఎలా జరుపుకున్నారో నాలుగు వాక్యాల్లో రాయండి.
3. మీరే విశాల స్థానంలో ఉంటే బొమ్మకు ఏ విధంగా సహాయం చేస్తారు? ఊహించి రాయండి.

## IV. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ. క్రింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు తెలిపి తిరిగి వాక్యాలు రాయండి.

1. క్రికెట్ ఆటలో మనదేశం ఘనకీర్తి సాధించింది
   ..........................................................................................
2. రాము సోము మంచి మిత్రులు
   ..........................................................................................
3. మా పాఠశాలలో స్వాతంత్ర్య ఉత్సవం బాగా జరుపుకొన్నాం.
   ..........................................................................................

ఆ. క్రింది వాక్యాలలో గీతగీసిన పదాలకు వ్యతిరేక పదాలు తెలిపి తిరిగి సరయిన వాక్యాలు రాయండి.

1. రామయ్య ఆరోగ్యంగా ఉన్నాడు.

.......................................................................................................................

2. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటుంది.

.......................................................................................................................

3. కష్టాలు వచ్చినపుడు బాధపడతారు.

.......................................................................................................................

## V. క్రింది వానిలో ఏదైనా ఒక దానికి సమాధానం చెప్పండి / రాయండి.

1. ఈ క్రింది గేయాన్ని పొడిగించండి.

గాంధీ అంటే నా కిష్టం<br>
నెహ్రూ అంటే నాకిష్టం<br>
ఆటలంటే నాకిష్టం<br>
పాటలంటే నా కిష్టం

................................................................

................................................................

................................................................

2. కుండలు చేసే / మగ్గం నేసే వ్యక్తిలా అభినయం చేసి చూపండి.
3. నీకు నచ్చిన చిత్రం గీసి దాని గురించి రాయండి.

## VI. క్రింది వానిలో ఏదేని ఒక దానికి సమాధానాలు చెప్పండి / రాయండి.

1. తెలుగు వెలుగు గేయంలో వీర పురుషులు, వీరనారులు, ప్రజాకవుల గురించి తెల్సుకొన్నారు కదా! మీకు తెలిసిన కవుల గురించి చెప్పండి.
2. నాగలక్ష్మి ఆపదలో ఉన్న తన తోబుట్టువులను కాపాడింది కదా! ఆపదలో ఎవరైన ఉంటే నీవు ఏం చేస్తావు?
3. మీ స్నేహితుల ఇంటికి వెళ్ళి అతనికి పుట్టిన రోజు శుభాకాంక్షలు ఎలా తెలియజేస్తారో రాయండి.

## VII. క్రింది వానికి సమాధానాలు రాయండి.

1. కింది పేరాను చదవండి. అవసరమైన చోట విరామ చిహ్నాలను (,) కామా, (.) ఫుల్‌స్టాప్‌ను ఉంచి తిరిగి రాయండి.

భారత కథలో అభిమన్యుడు పల్నాటి వీర చరిత్రలో బాలచంద్రుడు ధైర్య సాహసాలు చూపి యుద్ధాలు చేశారు విజయాలు సాధించారు.

2. కింది వాక్యాలు చదవండి.

గీత గీసిన పదాలను బహువచనంలోకి మార్చి రాయండి.

   1. డాక్టరు మందు ఇచ్చాడు.

   ........................................................................

   2. మా ఊరిలో పెంకుటిల్లు కలదు.

   ........................................................................

   3. ఎలుక బొరియలో నివసిస్తుంది.

   ........................................................................

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : 2½ గ ం॥

విద్యార్థి పేరు : ......................

విషయం : తెలుగు

రోల్ నెంబర్ : .......................

తరగతి : 5వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. "పేరు పెట్టండి" అనే పాఠ్యాంశాన్ని చదివి వినిపించి క్రింది ప్రశ్నలను అడగండి.

1. వినిపించిన పాఠ్యాంశం దేనికి సంబంధించినది.?
2. పాము పుట్టలోకి ఎందుకు దూరింది?
3. పాము వల్ల చీమలకు కలిగిన ఆపద ఏమి?
4. చీమలు, పాము వల్ల కలిగిన ఆపద నుంచి ఎలా బయటపడ్డాయి.?
5. ఈ కథ ద్వారా గ్రహించిన నీతి ఏమి.

## II. క్రింది గేయ పంక్తులను చదవండి. సరిచేసి వరస క్రమంలో రాయండి.

ఏ మంచి పూవులన్ పూజించినావో

జనియించినాడవీ స్వర్గ ఖండమున

నిను మోసే ఈ తల్లి కనక గర్భమున

ఏ పూర్వ పుణ్యమో ఏ యోగబలమో

.......................................................

.......................................................

.......................................................

.......................................................

ఆ. క్రింది పదాలు చదవండి. సరియగు పదాలతో ఖాళీలను పూరించండి.

(ఆనందం, ఉపకారం, మట్టి, అందరం)

1. దేశమంటే .................................... కాదోయ్
2. రిక్షా పిలుస్తా .................................. వెళదాం
3. మీరు చాలా .................................... చేశారు

ఇ. ఈ క్రింది పేరాను చదవండి. మూడు ప్రశ్నలు తయారు చేయండి.

రమేష్, సురేష్, గోపి ముగ్గురు స్నేహితులు. వీరు ముగ్గురు ఒక రోజు గోపి వాళ్ళ ఇంటిలో చేరారు. రమేష్, సురేష్‌తో ఈరోజు మా తాతగారు నాకు వంద రూపాయలు ఇచ్చి వెళ్ళారు. ఆ డబ్బుతో ఈ రోజు సరదాగా సినిమాకెళ్లాం అని అన్నాడు.

1. ........................................................................................

2. ........................................................................................

3. ........................................................................................

## III. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ. క్రింది వానిలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.

1. భారతదేశం యొక్క గొప్పదనం ఎటువంటిది?
2. ప్రధానోపాధ్యాయులు మెచ్చుకోవాలంటే మీరేం చేయాలి.?
3. దీపావళి పండుగ నాడు మీరేం చేస్తారు?
4. బొమ్మల కొలువులో ఏఏ బొమ్మలు ఉంటాయి?
5. మీకు తెలిసిన కొంత మంది దేశనాయకుల పేర్లు చెప్పండి.

ఆ. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి

1. కాకి, నక్క కథను మీ సొంత మాటల్లో రాయండి.
2. మీకిష్టమైన పండుగ గూర్చి సొంత మాటల్లో రాయండి.
3. మీ ప్రధానోపాధ్యాయులు గారిని రెండు రోజులు సెలవు కోరుతూ సెలవు పత్రం రాయండి.

## IV. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ. కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు తెలిపి తిరిగి వాక్యాలు రాయండి.

1. రమ పుట్టిన రోజునాడు ఉల్లాసంగా గడిపింది.

   ........................................................................................................

2. చక్రి బొమ్మలు గీయడంలో నేర్పరి.

   ........................................................................................................

3. సంకల్ప్ వాళ్ళ నాన్న ఇచ్చిన డబ్బులు పొదుపు చేసుకున్నాడు.

   ........................................................................................................

ఆ. కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు వ్యతిరేక పదాలు తెలిపి తిరిగి సరయిన వాక్యాలు రాయండి.

1. మన మాటలే మనకు స్వర్గాన్ని ఇస్తాయి.

.............................................................................................................................

2. ఉపకారం వల్ల మంచి పేరు వస్తుంది.

.............................................................................................................................

3. వెలుతురులో చదవాలి

.............................................................................................................................

## V. క్రింది వానిలో ఏదైనా ఒక దానికి సమాధానం చెప్పండి / రాయండి.

1. హరిదాసులా అభినయించండి.
2. కాకి, నక్క పాఠ్యాంశం ఆధారంగా కాకి, నక్కల మధ్య సంభాషణలు రాయండి.
3. మీకు నచ్చిన చిత్రం గీసి రంగులు వేసి, దానిని గురించి రాయండి.

## VI. క్రింది వానిలో ఏదేని ఒక దానికి సమాధానం చెప్పండి / రాయండి.

1. "దేశభక్తి" గేయాన్ని తెలుసుకున్నారు కదా! మీరు దేశానికి ఎలాంటి సేవ చేయాలని అనుకుంటున్నారు?
2. సుమకు, శ్రీధర్, ఇస్మాయిల్ సహాయం చేసారు కదా! మీ స్నేహితులు వేటికోసమైనా ఇబ్బంది పడితే మీరేం చేస్తారు?
3. మీ స్నేహితులకు "పండుగ రోజు" శుభాకాంక్షలు ఎలా తెలియచేస్తారు?

## VII. కింది వానికి సమాధానాలు రాయండి.

అ. రామయ్య పొలం దున్నాడు. గీతగీసిన పదాన్ని క్రియాపదం అంటారు. ఇలాంటి క్రియా పదాలు ఉపయోగిస్తూ 3 వాక్యాలు రాయండి.

1. ..........................................................................................
2. ..........................................................................................
3. ..........................................................................................

ఆ. కింది వాక్యాలు చదవండి. అవి ఏ కాలాన్ని తెలుపుతున్నాయో రాయండి.

1. రామారావు నిన్న సినిమా చూశాడు .......................................
2. మేరి హైద్రాబాద్‌కు వెళ్తుంది ................................................
3. శైలజ పాఠం చదువుచున్నది ................................................

ఇ. క్రింది వాక్యాలు చదవండి. గీతగీసిన పదాల వచనం మార్చి వాక్యాన్ని రాయండి.

1. నక్క అడవిలో తిరుగుచున్నది

.......................................................................................................

2. చెట్టు పైన రామచిలుక కూర్చున్నది.
3. వేటగాడి వలలో పావురం చిక్కింది